# అర్బన్ పార్క్ ఏర్పాటు చేస్తా

- అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి
- పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
- పెండింగ్ పనులను ఏడాదిలోగా పూర్తి చేస్తా
- వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- మార్నింగ్ వాకర్స్‌తో కలిసి వాకింగ్



వేములవాడలోని పోలీస్ స్టేషన్ దగ్గరలోని టీ హోటల్ వద్ద స్థానికులతో కలిసి టీ తాగుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

వేములవాడ, నవంబర్ 14: వేములవాడ పట్టణంలోని గుడి చెరువు సమీపంలో అర్బన్ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తానని నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు హామీ ఇచ్చారు. మంగళవారం పట్టణంలో మార్నింగ్ వాకర్స్‌తో కలిసి వాకింగ్ చేస్తూ వారితో మాట్లాడి ఓట్లను అభ్యర్థించారు. ముందుగా పలువురు వాకర్స్ మాట్లాడారు. ప్రాంగణంలో వాకింగ్ ట్రాక్స్, వ్యాయామ పరికరాలు సరిగ్గా లేవని, మహిళలకు ప్రత్యేక ట్రాక్ ఉంటే బాగుంటుందని చల్మెడ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడారు. వేములవాడ పట్టణంలో వ్యాయామానికి సంబంధించిన పరికరాలు, వాకింగ్ ట్రాక్స్ నిర్మాణం కోసం ₹2కోట్లు మంజూర్రై, ఎన్నికల కోడ్ వల్ల పనులు నిలిచిపోయాయని చెప్పారు. ఎన్నికలు ముగిసిన ఆరు నెలల్లోగా పనులు పూర్తవుతాయన్నారు. అలాగే పట్టణంలో ఐదు ఎకరాల్లో మినీ స్టేడియం నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఎన్నికల తర్వాత ప్రారంభించడానికి సిద్ధమవుతోందన్నారు. వీటితో పాటు వాకర్స్‌కు సంబంధించిన పెండింగ్ పనులను ఏడాదిలోపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి చేయాలనే ఆశయంతో మీ ముందుకు వస్తున్నానని, అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న హోటల్‌లో స్థానికులతో కలిసి టీ తాగారు. అంతకుముందు వాకర్స్‌ను కలిసేందుకు చల్మెడ బుల్లెట్ వాహనంపై రావడం చూపరులను ఆకట్టుకుంది. ఆయన వెంట ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, పార్టీ రూరల్ మండలాధ్యక్షుడు గోస్కుల రవి, సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, గజానంద రావు, నరాల దేవేందర్, గోపు బాలరాజు, గూడూరి మధు, ముప్పిడి శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, సీనియర్ వాకర్స్ డాక్టర్ నాగరమేశ్, బూర సదానందం, గోపు మల్లేశం, కిరణ్, పరశురాములు, దేవేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

వేములవాడ రూరల్, నవంబర్ 14: వేములవాడ రూరల్ మండలం నమిలిగుండుపల్లి మాజీ సర్పంచ్ రఫీ కుటుంబాన్ని చల్మెడ లక్ష్మీనరసింహారావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ మంగళవారం పరామర్శించారు. రఫీ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్తగా రఫీకి మంచి పేరుందని, పార్టీ కోసం పనిచేసిన కార్యకర్త అని పలువురు చల్మెడకు వివరించారు. కాగా జడ్పీ చైర్‌పర్సన్ అరుణ సొంతగ్రామం నమిలిగుండుపల్లి కావడంతో పాటు రఫీ కుటుంబసభ్యులతో ఉన్న అనుబంధంతో కుటుంబసభ్యులను ఓదార్చి కంటతడి పెట్టారు. రఫీ కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా కల్పించారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు మనోహర్‌రెడ్డి, తిరుపతి, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## నేడు కోనరావుపేటలో కేటీఆర్ రోడ్ షో

కోనరావుపేట, నవంబర్ 14: మండలకేంద్రంలో బుధవారం మంత్రి కేటీఆర్ రోడ్ షోకు హాజరుకానున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా ప్రచారం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొని రోడ్ షోను విజయవంతం చేయాలని కోరారు.

## 'ఛలో మల్యాల'ను జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఈర్లపల్లి రాజు

చందుర్తి, నవంబర్14: బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు నియోజకవర్గ అభివృద్ధికి మలుపు అని బీఆర్ఎస్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు ఈర్లపల్లి రాజు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బుధవారం మల్యాల గ్రామంలో నిర్వహించే కేటీఆర్ భారీ బహిరంగ సభకు అత్యధిక సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు . చల్మెడ లక్ష్మీనరసింహారావుపై అర్థరహిత ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్, బీజేపీ నాయకులకు సూచించారు. యువత, మహిళలు, దివ్యాంగులు, పార్టీ శ్రేణులు, వివిధ విభాగాల నాయకులు హాజరై బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు తెలిపాలని కోరారు. ఇక్కడ వైస్ ఎంపీపీ అబ్రహం, ఏఎంసీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్ ఉన్నారు.

## మూడపెల్లిలో బీఆర్ఎస్ ఆఫీస్ ప్రారంభం



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న గ్రామ శాఖ అధ్యక్షుడు వట్టిమల్ల లక్ష్మణ్

చందుర్తి, నవంబర్ 14: బీఆర్ఎస్ గ్రామ శాఖ కార్యాలయాన్ని మంగళవారం మూడపెల్లిలో ప్రారంభించారు. గ్రామంలోని బస్టాండ్ ప్రాంతంలో కార్యాలయాన్ని ప్రారంభించగా అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షుడు వట్టమల్ల లక్ష్మణ్ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రజల పక్షపాతి అని, నిరంతరం అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడుతుందన్నారు. ఇక్కడ సర్పంచ్ చిలుక అంజిబాబు, ఆర్‌బీఎస్ జిల్లా డైరెక్టర్ బొప్ప వెంకన్న, మాజీ సర్పంచ్ సంటి బాబురావు, అనిల్ రావు, సిరిగిరి సుధాకర్, నేతికుంట అనిల్, బద్దం బాపురెడ్డి, బుర్ర ప్రవీణ్, గండికోట వెంకటేశ్ ఉన్నారు.

## రాజన్న ఆలయ గండదీపంపై ఆకాశదీపం

వేములవాడ టౌన్, నవంబర్ 14: కార్తీకమాసం సందర్భంగా రాజన్న ఆలయంలోని గండదీపంపై మంగళవారం ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు ఆకాశదీపాన్ని వెలిగించారు. ఆకాశదీపానికి ప్రత్యేక పూజలు చేసి గండదీపంపై ఉంచారు. ఈ దీపం కార్తీకమాసం పూర్తయ్యే వరకు ఉంటుందని అర్చకులు వెల్లడించారు.



గండదీపంపై ఆకాశదీపాన్ని పెడుతున్న ఆలయ స్థానాచార్యులు

# ఇంటింటా తిరుగుతూ..ఓటును అభ్యర్థిస్తూ

కోనరావుపేట, నవంబర్ 14: వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా సర్పంచ్ మంతెన సంతోశ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఇక్కడ మాజీ మావోయిస్టు నేత, బీఆర్ఎస్ నాయకురాలు నేరేళ్ల జ్యోతి, గ్రామశాఖ అధ్యక్షుడు పాల్గొన్నారు.

రుద్రంగి, నవంబర్ 14: అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రుద్రంగి మండలకేంద్రంలో పలు కుల సంఘాలు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. చల్మెడ లక్ష్మీ నరసింహారావుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు గంగం మహేశ్, కొమురె శంకర్, మంచె రాజేశం, కేసీరెడ్డి నర్సారెడ్డి, దయ్యాల కమలాకర్, చెప్యాల గణేశ్, మాడిశెట్టి ఆనందం, బండారి నర్సయ్య, కొడగంటి శ్యామ్, దయ్యాల నారాయణ, తలారి నర్సయ్య, కాదాసు లక్ష్మణ్, దాసరి గంగారాజం, సింగారపు గంగారెడ్డి, సింగారపు గంగాధర్, అచ్యూత్ పాల్గొన్నారు.



కోనరావుపేట: వెంకట్రావుపేటలో వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా ప్రచారం చేస్తున్న సర్పంచ్ సంతోష్



రుద్రంగి: చల్మెడ లక్ష్మీ నరసింహరావుకు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ, సెస్ డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకులు

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 14: బొప్పాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన డీ. శ్రీజ, జీ. రిషిత, ఏ. సంయుక్త రాష్ట్రస్థాయి (అండర్–14) ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పీడీ ప్రభాకర్ మంగళవారం తెలిపారు. ఈనెల 15 నుంచి 18 వరకు తూప్రాన్‌లో జరిగే పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

## ఈవీఎంలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి

వేములవాడ, నవంబర్ 14: ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఈవీఎంల కమిషనింగ్ చేయాల్సి ఉంటుందని, అధికారులు కమిషనింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు. మంగళవారం వేములవాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సెక్టార్ అధికారులకు, ఏఈవోలకు ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల బరిలో ఉండే అభ్యర్థులు ఖరారయ్యాక ఈవీఎంల కమిషనింగ్ ఉంటుందన్నారు. ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ జరిగే సమయంలో బరిలో ఉండే అభ్యర్థులు కూడా హాజరువుతారన్నారు. సమావేశంలో వేములవాడ రిటర్నింగ్ అధికారి మధుసూదన్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ ఉన్నారు.

## అనిల్, రమేశ్‌కు జాతీయ అవార్డులు

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 14: మండల కేంద్రానికి చెందిన కార్వింగ్ కళాకారుడు చామంతుల అనిల్, పర్యావరణ ప్రేమికుడు దుంపెన రమేశ్‌కు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ అవార్డులను ప్రకటించారు. డిసెంబర్ 10న వారు అవార్డులను అందుకోనున్నట్లు తెలిపారు. వారిని పలువురు అభినందించారు.